# సర్కారు బడులను బలోపేతం చేయాలి

- బీఆర్ఎస్ హయాంలోనే గురుకులాల ఏర్పాటు
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ

సారంగాపూర్, జూన్12: ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెంబట్ల-కోనాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆయన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని, ప్రైవేట్‌కు దీటుగా సర్కారు బడుల్లో ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్ఎస్ హయాంలో గురుకులాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.1.50 కోట్లతో కోనాపూర్-పెంబట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పనులు పూర్తి చేశామన్నారు. చేసిన పనులకు బిల్లులు వచ్చేలా కలెక్టర్ చొరవ చూపాలన్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, బడిబాటలో భాగంగా కోనాపూర్ పాఠశాలలో టీచర్లు 37మంది విద్యార్థులను చేర్పించడం అభినందనీయమని కొనియాడారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు దుస్తులు కుట్టిన మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. ఇటీవల పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థిని అక్షరను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్‌రావు, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, ఎంపీపీ కొల్ముల రమణ, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్ రమేశ్, ఎంఈవో భీమయ్య, ఎంపీవో శశికుమార్, ఇన్‌చార్జి హెచ్ఎం మానేరు శంకర్, ఏఈ భూపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునంద, కార్యదర్శి సంతోష్, నాయకులు గుర్రాల రాజేందర్‌రెడ్డి, సుధాకర్‌రావు, కోల శ్రీనివాస్, రాజు, లక్ష్మీరాజం, రాజేందర్, మల్లేశం, పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే సంజయ్, జడ్పీ చైర్‌పర్సన్ వసంత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కలెక్టర్ యాస్మిన్ బాషా, తదితరులు

### విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జగిత్యాల టౌన్, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో సర్కారు కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఉన్నత స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని సూచించారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు పిల్లలను చేర్పించాలని కోరారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా విద్యనందిస్తున్నట్లు తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, ఆర్డీవో మధుసూదన్, కేడీసీసీ జిల్లా మెంబర్ రాంచందర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎంపీపీ రమేశ్, వైస్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలి

- విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- పెగడపల్లిలో కలెక్టర్‌తో కలిసి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు పంపిణీ

పెగడపల్లి: విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ యాస్మిన్ బాషా, తదితరులు

పెగడపల్లి , జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. పెగడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తున్నామని, ఇంకా ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళా సంఘాల సభ్యులతో కమిటీలు వేసి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందనున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డిని విప్, కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీవో సంపత్‌రావు, డీపీవో దేవరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, ఎంపీపీ శోభ, జడ్పీటీసీ రాజేందర్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, ఎంఈవో శ్రీనివాస్, ఏపీఎం సమత, హెచ్ఎం లలిత, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ధర్మపురి, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ

- 'నమస్తే' కథనానికి స్పందన

జగిత్యాల టౌన్, జూన్ 12: పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌ను ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి సందర్శించారు. బుధవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'స్కూల్ ఇలా.. చదువు లెలా..' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎమ్మెల్సీ పాఠశాలకు వెళ్లి వసతులను పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. గర్ల్స్ హైస్కూల్ భవనం శిథిలావస్థలో ఉండగా, నూతన భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలు అందించాలని సూచించారు. పాఠశాలలో 'మన ఊరు-మన బడి' కింద పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏడాది గడిచినా పూర్తి చేయలేదని, నిబంధనల ప్రకారం అతడిని తొలగించే అవకాశం ఉందన్నారు. తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించాలని సూచించారు. ఈ విషయమై కలెక్టర్ చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.

ఆర్ అండ్‌బీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## బీసీలు ఐక్యంగా ఉండాలి

రాయికల్, జూన్ 12: బీసీల ఐక్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు బోగ శ్రావణి పేర్కొన్నారు. ఇటిక్యాల గ్రామంలో బుధవారం బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఇటిక్యాల మాజీ సర్పంచ్ లావణ్య-వేణు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసవి రవి, బీసీ ఐక్యత సంఘం అధ్యక్షుడు రొట్టె శ్రీధర్, ఉపాధ్యక్షులు భూషణవేణి శ్రీనివాస్ యాదవ్, సింగని నవీన్, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి అంజయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్ యాదవ్, సత్యం గౌడ్, వీఎస్ఎస్ చైర్మన్ నేతుల రాజేందర్ యాదవ్, బీసీ ఐక్యత సంఘం నాయకులు నారాయణ గౌడ్, సాయ గౌడ్, రాజేందర్ గౌడ్, కోల శ్రీనివాస్, ఉట్నూరి రవి, కడార్ల చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం సభ్యులు అన్నవేని వేణు, చంద్రయ్య, హనుమాండ్లు, రాపర్తి హనుమాండ్లు, వెంకటి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు పంపిణీ

మేడిపల్లి: విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు

మేడిపల్లి, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భీమారం మండలం వెంకట్రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆయన సరస్వతీ మాతకు పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, ఎంపీటీసీ లక్ష్మి, అడిషనల్ కలెక్టర్ రాంబాబు, తహసీల్దార్ రవికిరణ్, ఎంపీడీవో చిరంజీవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, ఎంఈవో గంగుల నరేశం తదితరులు పాల్గొన్నారు.

### అంబారిపేటలో..

కథలాపూర్, జూన్ 12: అంబారిపేట గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య నందిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ అడిషనల్ కలెక్టర్ రాంబాబు, ఎంపీపీ రేవతి, ఎంపీడీవో శంకర్, ఎంఈవో ఆనందరావు, ఎంపీవో ప్రవీణ్, ఎంపీటీసీ గంగరాజం, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ

సారంగాపూర్: లచ్చక్కపేటలో ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జగిత్యాల రూరల్/సారంగాపూర్/ రాయికల్, జూన్ 12: జగిత్యాల రూరల్ మండలం పొలాస, సారంగాపూర్ మండలం లచ్చక్కపేట, రాయికల్ పట్టణంలోని ఆరో వార్డులో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు మమత, ఉష, ప్రభ, శారద, గంగలక్ష్మి, పద్మ, ఉమాదేవి, రమాదేవి, ఆయాలు సుభద్ర, స్వరూప పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

పెగడపల్లి, జూన్ 12: వ్యవసాయానికి అంతరాయం లేకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ డీఈఈ రాజిరెడ్డి ఆదేశించారు. బతికపల్లి విద్యుత్ ఉప కేంద్రంలో బుధవారం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు తలెత్తకుండా ఎర్తింగ్ పనులు సక్రమంగా చేపట్టి, వాటి వద్ద తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ వరుణ్‌కుమార్, ఏఈ మధు, సబ్ ఇంజినీర్ భాస్కర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## తైబజారు రుసుం వసూళ్లు నిలిపివేయాలి

కోరుట్ల, జూన్ 12: కోరుట్లలో చిరు వ్యాపారుల నుంచి తైబజారు రుసుం వసూళ్లు నిలిపివేయాలని నేషనల్ హకర్స్ ఫెడరేషన్ పట్టణాధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్ పేర్కొన్నారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ అధికారులు తైబజార్ టెండరు నిర్వహిస్తూ చిరు వ్యాపారుల పొట్టకొడుతున్నారని ఆరోపించారు. గత ఏప్రిల్‌లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, తీర్పు రాకముందే వసూలు చేయడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని కోర్టు తీర్పు వచ్చే వరకు తైబజారు రుసుం వసూళ్లు నిలిపివేయాలని కోరారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు అబ్దుల్ ముసావిర్, మారు హనుమక్క, బాలక్క, లక్ష్మి, మల్లవ్వ, అలువాల లక్ష్మి, గంగాధర్, ముజీబ్, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ కూల్చివేత

కోరుట్ల, జూన్ 12: పట్టణంలోని పూల్ వాగు కాలువను ఆనుకొని సర్వే నంబర్ 537లో అక్రమంగా నిర్మించిన ప్రహరీని మున్సిపల్ అధికారులు బుధవారం ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే తొలగిస్తామని కమిషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. ఇక్కడ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ రమ్య, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## లోకమాత పోచమ్మ బోనాలు

సారంగాపూర్, జూన్ 12: మండలంలోని లచ్చక్కపేట గ్రామంలో బుధవారం లోకమాత పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రావణి, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో బాలిక మృతి

సారంగాపూర్, జూన్12: కరెంట్ షాక్‌కు పద్నాలుగేండ్ల బాలిక బలయింది. పోలీసుల వివరాల ప్రకారం.. బీర్‌పూర్‌కు చెందిన అశ్విత (14) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నది. మంగళవారం సాయంత్రం ఆమె బాత్రూమ్‌కు వెళ్లి వస్తూ విద్యుత్ సరఫరా అవుతున్న ఇనుప డోర్‌ను ముట్టుకున్నది. దీంతో షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయింది. అశ్విత మృతితో కుటుంబీకులు బోరున విలపించారు. తల్లి సముద్రాల సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, జూన్ 12: జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన మెడపట్ల లక్ష్మణ్, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన అలుసాని రాజేశ్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. అలాగే, బీఆర్ఎస్ కార్యకర్త కొత్తూరి రవితేజ తల్లిదండ్రులు రాజలింగం-లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి, ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, సునీత-లక్ష్మణ్, నాయకులు తిరుపతి, జాన్, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, గంగన్న, రాజిరెడ్డి, గంగారాం, నరేశ్, శ్రీను, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

## జువ్వాడిని కలిసిన పోలీస్ అధికారులు

మెట్‌పల్లి, జూన్ 12: కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ మెట్‌పల్లి సీఐ నవీన్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం ఎస్ఐలు కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్ ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఇబ్రహీంపట్నం, జూన్ 12 : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలి

రాయికల్, జూన్ 12: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోగినిపెల్లి తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు రాజలింగం, నాయకులు రంగారెడ్డి, రవి, దుబ్బారెడ్డి, మల్లేశం, హరికృష్ణ పాల్గొన్నారు.

## దుకాణాల్లో అధికారుల తనిఖీలు

మెట్‌పల్లి, జూన్ 12: పట్టణంలోని పలు దుకాణాల్లో బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ కిరాణా దుకాణంలో కుడకపొడి ప్యాకెట్లపై తయారీ, గడువు తేదీ లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. జరిమానా విధించి, దుకాణం సీజ్ చేశారు. కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి అనూష స్పష్టం చేశారు.

## ఆలయానికి విరాళం అందజేత

కోరుట్ల రూరల్, జూన్ 12: యూసుఫ్‌నగర్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక-సురేశ్‌గౌడ్ బుధవారం రూ.10,116 అందజేశారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు సత్యనారాయణ, నర్సయ్య, నగేశ్, తుక్కయ్య, భూమేశ్, లక్ష్మణ్, సత్యనారాయణ, గంగాధర్, గంగపుత్ర సంఘం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అందని యూనిఫాంలు

మెట్‌పల్లి రూరల్, జూన్ 12: మండలంలోని జగ్గసాగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సమస్యలు నెలకొన్నాయి. పాఠ్య పుస్తకాలు వచ్చినప్పటికీ, యూనిఫాంలు రాలేదని హెచ్ఎం ప్రభాకర్ తెలిపారు. 'మన ఊరు- మన బడి' కింద పాఠశాలలో మూత్రశాలలు నిర్మించినప్పటికీ ప్రారంభించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డైనింగ్ హాల్ నిర్మాణం పునాది దశలోనే నిలిచిపోయింది.

## సాదాసీదాగా మండల సమావేశం

జగిత్యాల రూరల్, జూన్ 12: జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ములాసపు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సందర్భంగా సభ్యులు వివిధ అంశాలపై చర్చించారు. పలు సమస్యలపై సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ములాసపు లక్ష్మి మాట్లాడుతూ, తిప్పన్నపేట శ్మశాన వాటికలో వాటర్ ట్యాంక్, ఐకేపీ సెంటర్‌కు ప్రహరీ నిర్మించాలని చెప్పినా పట్టించుకోవడం లేదని పీఆర్ ఏఈ రాజమల్లయ్యతో పాటు ఐకేపీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ మహేశ్ మాట్లాడుతూ, ఐదేళ్లు ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి

## వెల్గటూర్ ఠాణా ఎదుట ఇద్దరు ఆత్మహత్యాయత్నం

వెల్గటూర్, జూన్ 12: తమపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇద్దరు బుధవారం వెల్గటూర్ ఠాణా ఎదుట ఆందోళన చేపట్టారు. ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కప్పరావుపేటకు చెందిన గాజుల లచ్చయ్య, గాజుల రాకేశ్‌పై గత నెల 4న పైడిపల్లి, ముత్తునూర్, ముంజంపల్లికి చెందిన ఎనిమిది మంది యువకులు దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదైంది. అందులో ఏ4 నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా వారిని అరెస్టు చేయాలని పోలీసుల చుట్టు తిరిగినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బుధవారం ఠాణా ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ధర్మపురి సీఐ అక్కడికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. నాలుగు రోజుల్లో నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇచ్చి, వారిని అక్కడి నుంచి పంపించారు. ఈ విషయమై ఎస్ఐని వివరణ కోరగా, ఎనిమిది మందిలో ఇప్పటికే ఒకరిని అరెస్టు చేశామని, మరో ముగ్గురు కోర్టు నుంచి బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. మిగిలిన నలుగురి కోసం గాలిస్తున్నామని, త్వరగా పట్టుకుంటామని వివరించారు.

ఒంటిపై పెట్రోల్ పోసుకుంటున్న బాధితులను అడ్డుకుంటున్న పోలీసులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

## తెరుచుకున్న విద్యాసంస్థలు

సారంగాపూర్/ కోరుట్ల/మల్లాపూర్/వెల్గటూర్, జూన్ 12: సారంగపూర్, బీర్‌పూర్, కోరుట్ల, మల్లాపూర్, వెల్గటూర్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బుధవారం తెరుచుకున్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, దుస్తులు పంపిణీ చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

కోరుట్ల రూరల్, జూన్ 12: మండలంలోని పైడిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001-02 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం స్థానిక అమ్మవారి ఆలయ ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, జూన్ 12: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల 2000-01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు జగ్గసాగర్ కొండస్వామి ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులంతా ఒక చోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో వెల్లుల్ల తాజా మాజీ సర్పంచ్ గూడూరు రజినీ, అంకం శంకర్, ఇట్టెడి మహేశ్, శ్రావణ్, చందు, సంజీవ్, స్వప్న, మంజుల, మాధవి పాల్గొన్నారు.

మల్లాపూర్, జూన్ 12: కొత్తదాంరాజ్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడిపల్లి, జూన్ 12: మండలంలోని కల్వకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2008-09 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మిత్రులంతా ఒక చోట కలిసి తమ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

# మద్యం మత్తులో ప్రయాణికుడి వీరంగం

కోరుట్ల, జూన్ 12: మద్యం మత్తులో ఓ ప్రయాణికుడు కోరుట్ల కొత్త బస్టాండ్‌లో వీరంగం సృష్టించాడు. ఆర్టీసీ విజిలెన్స్ గార్డుపై కత్తితో దాడి చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్ల బస్టాండ్‌లో ఆర్టీసీ విజిల